క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ వెంకటరావు

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెంలో గౌరీ సేవా సంఘం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం దువ్వాడ ట్రాఫిక్ సీఐ కె.వెంకటరావు ప్రారంభించారు. కేంద్రంలో మజ్జిగ పంపిణీ చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గౌరీసేవాసంఘం నాయకులు మల్ల అప్పలరాజు, దొడ్డి సూర్యానారాయణ, ఆర్. ప్రసాదరావు, సన్యాసినాయుడు, రామారావు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మే 20న జాతీయ సమ్మె

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు



వర్క్ షాప్‌లో ప్రసంగిస్తున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నర్సింగరావు

ఉక్కునగరం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా.. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలనే డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా మే 20న నిర్వహించనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీహెచ్. నర్సింగరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్టీల్ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల నాయకత్వ నిర్మాణ వర్క్ షాప్‌లో ఆయన ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తుందని అన్నారు. కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చిందన్నారు. ప్రజల త్యాగాలతో నిర్మించిన సీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రైల్వేలు, బ్యాంకులు, ఎల్‌ఐసీ, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులు ఇలా దేశ ఆర్థిక మూలాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, తొలగింపులు ఆపాలని, ఫార్మా, రసాయన పరిశ్రమలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. వర్క్ షాప్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ఎం. శ్రీనివాస్, ఆర్.కె.ఎస్.వి. కుమార్, వివిధ జిల్లాల నాయకులు సీహెచ్. అమ్మన్ననాయుడు, పి. తేజేశ్వరరావు, డి. రమణారావు, టి.వి. రమణ, ఆర్. శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కూర్మన్నపాలెం: అగనంపూడిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఫార్మాకాలనీకి చెందిన నమ్మి అచ్చెయ్యమ్మ(64) పని మీద డెంకాడ కాలనీకి వెళ్తూ జాతీయ రహదారి దాటుతుండగా విజయవాడ నుంచి వేగంగా వస్తున్న బొలెరో వాహనం ఆమెను ఢీ కొంది. దీంతో ఆమె కింద పడిపోవడంతో బలంగా గాయపడింది. స్థానికులు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త రాములు , కుమారుడు అప్పలనాయుడు ఉన్నారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బొలెరో డ్రైవర్ సాయిబాబును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న కరణంరెడ్డి

గాజువాక: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గాజువాక ప్రాంతంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల్లోని బూత్ స్థాయిల్లో ఆ పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. పాతకర్ణవానిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి నూకరాజు, గూటూరు శంకరరావు, బొండా ఎల్లాజీరావు, జీలకర్ర రమణ, పద్మ, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

జగదానందకారక..

నేత్రపర్వంగా రాములోరి కల్యాణం



70వ వార్డు చట్టివానిపాలెంలో సీతారాముల విశేషాలంకరణ



నడుపూరులో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

శ్రీరామనవమి పర్వదినాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే రామాలయాలకు భక్తులు పోటెత్తారు. రామ నామాన్ని హోరెత్తించారు. ఆయా ఆలయ ప్రాంగణాల్లో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సన్నాయి మేళంతో పట్టాభిరాముడి కల్యాణం నిర్వహించారు. జానకి రాముల కల్యాణాన్ని కనులారా వీక్షించి భక్తజనం తరించారు.

నందడిగా శ్రీరామనవమి వేడుకలు

రామాలయాలకు పోటెత్తిన భక్తులు

భారీగా అన్నసమారాధనలు



సమతానగర్‌లో..



దిబ్బపాలెం కాలనీలోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఉత్సవమూర్తుల ఊరేగింపులో ఎస్‌బీఎల్ అధినేత బాలాజీ తదితరులు



నెల్లిముక్కు రామాలయంలో అన్న సమారాధన

గాజువాక : గాజువాక కణితి రోడ్‌లో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

- 70వ వార్డు చట్టివానిపాలెంలో సీతారాముల కల్యాణోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.
- 71వ వార్డు కుంచుమాంబ కాలనీలో భక్తులకు పానకం, ప్రసాద వితరణ చేశారు.
- 72వ వార్డు పాతకర్ణవానిపాలెం రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధనలో 5వేల మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్టు నిర్వాహకులు కరణంరెడ్డి నర్సింగరావు, కరణం కనకారావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కరణం రామకృష్ణ, గొంతిన దేముడు, సురేష్ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డు నడుపూరు రామాలయంలో సీతారాములను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజల అనంతరం సీతాకల్యాణం జరిపించారు.

- జీవీఎంసీ 75వ వార్డు పరిధి నెల్లిముక్కు రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని ఆలయ కమిటీ సభ్యులు నీలాపు శ్రీనివాసరెడ్డి, వెంపాడ ఆనంద్‌రెడ్డి, గొందేశి సుమన్‌రెడ్డి, వెంపాడ పైడిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు గొందేశి మహేశ్వరరెడ్డి, పులి రమణారెడ్డి, అప్పలరెడ్డి పర్యవేక్షించారు.
- సమతానగర్‌లో కమ్యూనిటీ హాల్ వద్ద సీతారాములు కల్యాణాన్ని సమతానగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన చేశారు.
- బీసీ రోడ్డులోని భక్తాంజనేయస్వామి ఆలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు కన్నేపల్లి సీతాపతి శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు.

అక్కిరెడ్డిపాలెం: శీలానగర్ ఎస్‌బీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో సీతారాముల కల్యాణం కనువల పండువగా నిర్వహించారు. సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలను ఎస్‌బీఎల్‌లో ఊరేగించారు.కార్యక్రమంలో ఎస్‌బీఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

-68వ వార్డు అక్కిరెడ్డిపాలెం, రాంనగర్, మిందీ, గుడివాడఅప్పన్నకాలనీలో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. అక్కిరెడ్డిపాలెంలో నిర్వహించిన కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సంగ్రాన నూకరాజు, బోగాది సన్యాసిరావు పాల్గొన్నారు.

– 69వ వార్డు నాతయ్యపాలెం రామాలయంలో నిర్వహించిన కల్యాణంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. తుంగ్లాం, హరిజనజగ్గయ్యపాలెం తదితర ప్రాంతాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఉక్కునగరంలో..

ఉక్కునగరం: సెక్టార్-1లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఆపరేషన్స్) సలీం జి పురుషోత్తమన్ పూజల్లో పాల్గొన్నారు.

- స్థానిక హనుమాన్ ఆలయంలో సీతారామ కల్యాణం వైభవంగా జరిగింది. వేడుకల్లో భాగంగా 24 గంటల భజనలు చేశారు.
- సత్యసాయి మందిరంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. వేకువజామున స్వామికి సుప్రభాతం, నగర సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ జి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



79వ వార్డు జాబిలీహిల్స్‌లో సారె ఊరేగిస్తున్న మహిళలు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

అగనంపూడి: జీవీఎంసీ 88వ వార్డు దువ్వాడ సెక్టార్-1, సంధ్యానగర్ కాలనీ, వెదుళ్లనరవల్లో నిర్వహించిన పూజల్లో మాజీ కార్పొరేటర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు బొప్పా నాగరాజు పాల్గొని పూజలు చేసి అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు.

- 79వ వార్డు జాబిలీహిల్స్‌లోని కోదండరామాలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సారెను ఆలయం నుంచి శనివాడ వరకు భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు.
- 85వ వార్డు దిబ్బపాలెం రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకను భక్తులు కనులారా వీక్షించారు. బీసీకాలనీ, కొండయ్యవలస, అండమాన్ కొండయ్యవలస, దిబ్బపాలెం, పాత దానబోయినపాలెం, పెదమడక పినమడకల్లోని రామాలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అన్నిచోట్ల భారీ అన్న సమారాధనలు జరిపించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, రౌతు శ్రీనివాసరావు, నాయకులు ఇల్లపు ప్రసాద్, యలమంచిలి చిన అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ,ఉక్కు కార్మిక సంఘాల నాయకులు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, రామస్వామి, కె.సత్యనారాయణరావు పాల్గొన్నారు.
- ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ అగనంపూడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో మహాభోగ నివేదన చేపట్టారు.కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బీకే త్రివేణి , అగనంపూడి ఇన్‌చార్జి రామకోటి పాల్గొన్నారు.
- 79వ వార్డు పాత అగనంపూడి సత్రం కూడలిలోని మహాత్మాగాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో సీతారాముల వారికి పూజలు చేశారు.



సీతారాములకు పూజలు చేస్తున్న కోమటి శ్రీనివాసరావు దంపతులు



అన్న సమారాధన నిర్వహిస్తున్న బొడ్డగోవింద్



అగనంపూడి బీసీకాలనీలో పూజలు చేస్తున్న నాయకులు, కమిటీ సభ్యులు



గల్లవానిపాలెంలో సీతారాముల పెళ్లి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

కూర్మన్నపాలెం: కణితి రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో వేలాది భక్తులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డగోవింద్,ప్రగడ వేణుబాబు, శ్రీనివాసరావు, దానప్పలు తదితరులు అన్నసమారాధనను ప్రారంభించారు.,తిరుమలనగర్ వాసులు పానకం పంపిణీ చేశారు.

- గవరవీధి అప్పికొండ,కణితి,యాదవజగ్గరాజుపేట రామాలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కోమటి శ్రీనివాసరావు రమాదేవి దంపతులు పూజలు చేశారు.
- కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం.వి. కాశీరాజు,ప్రధాన అర్చకుడు పవన్‌కుమార్, నర్సింహాచార్యులు పాల్గొన్నారు.



ఉక్కు వెంకన్న ఆలయంలో నిర్వహించిన కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ఉక్కు హనుమాన్ దేవాలయంలో 24 గంటల భజనలో భక్తులు



నాతయ్యపాలెంలో స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అక్కిరెడ్డిపాలెం రామాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి

ఘనంగా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం



విశేష అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు లంకెలపాలెంలోని అంగాల పరమేశ్వరి అమ్మవారి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ పెందుర్తి నియోజకవర్గ నాయకుడు గండి రవికుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్న సమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గెంజి సురేష్, మంత్రి గిరి ప్రసాద్, యడ్ల నాయుడు, ఐడీ బాబు, కరక రాము, గిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు గండి రవి

రౌడీయిజం చేస్తే కఠిన చర్యలు

సీతమ్మధార: అల్లర్లు సృష్టించినా, రౌడీయిజం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ద్వారకా సీఐ డి.వి.రమణ హెచ్చరించారు. ద్వారకా పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, వేలి ముద్రలతోపాటు సంతకాలు సేకరించారు. ఎవరు ఏ కేసుల్లో ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు మద్యం షాపుల వద్ద తాగి గొడవలు చేస్తే చర్యలు ఊరుకునేది లేదన్నారు. రౌడీషీటర్లందరూ మంచిగా ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. తగాదాలు, కొట్లాటల్లో తలదూర్చకుండా కుటుంబాలతో కలిసి హాయిగా జీవించాలని సూచించారు. పోలీస్ నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తించుకుని, సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. హాజరు కాని రౌడీషీటర్‌కు ఫోన్‌లో మాట్లాడి కౌన్సెలింగ్ చేశారు. ప్రతి ఆదివారం స్టేషన్‌కు తప్పనిసరిగా రావాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

కంచరపాలెం: కాన్వెంటు కూడలిలో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈవో డీవీఎస్ సురేష్‌బాబా నేతృత్వంలో అర్చకులు పులఖండం శ్రీకాంత్ శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పూజారి వాసుపల్లి విజయమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలతో పాటు రూ.10, రూ. 50 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సిబ్బంది, ట్రస్టు సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

ఉక్కు దీక్షలకు భెల్ సీఐటీయూ మద్దతు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన1469వ రోజు రిలే నిరాహార దీక్షా శిబిరంలో ఆదివారం పబ్లిక్ సెక్టార్ యూనియన్ భెల్ ప్రతినిధులు, భెల్ సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. సీటూ ప్రధాన కార్యదర్శి జి.టి.పి.ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ విషయంలో స్పష్టమైన వైఖరి వెల్లడించడం లేదన్నారు. ఇక్కడ ఉన్న ఉద్యోగులను వీఆర్‌ఎస్ పేరుతో ఇంటికి పంపించేసి, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి కంపెనీను ప్రైవేటీ కరణ చేయడానికి ఆలోచిస్తుందని ఆరోపించారు. పోరాటంతోనే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.జగన్నాథరావు, అప్పలనారాయణ, హెచ్.భోగేష్, కె.పవన్‌కుమార్, సీహెచ్.నారాయణ, నారపురెడ్డి, ఎస్.అప్పారావు, విశ్రాంత ప్రొఫెసర్ సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న భెల్ పబ్లిక్ సెక్టార్ యూనియన్ నాయకులు

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. 108 స్వర్ణసంపెంగలతో అష్టోత్తర శతనామావళి పూజ చేశారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

వైభవంగా నిత్యకల్యాణం

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను కొలువుంచి, ఉదయం 9.30 నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణ. ధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణాన్ని జరిపారు.